


TGTEL/25/A31

# నేటి దిక్సూచి

తెలుగు దిన పత్రిక




ప్రచురణ. రంగారెడ్డి, సంపుటి:01 సంచిక :182 ఎడిటర్ పి. అలివేలు పేజీలు : 04, వెల. 2రూ/ శనివారం- 01- ఆగస్టు - 2026




## భారత్‌పై ట్రంప్ ప్రభుత్వ ప్రత్యేక దృష్టి..

### కొత్త దౌత్య వ్యూహం సిద్ధం

ట్రంప్ కొత్త వ్యూహంలో భారత్‌కు ప్రాధాన్యం

ఆసియాపై దృష్టి పెంచనున్న అమెరికా

చైనా ప్రచారాన్ని ఎదుర్కోవడమే లక్ష్యం

డిజిటల్ వేదికలకు అధిక ప్రాధాన్యం

షార్ట్ వీడియోలు, పోడ్‌కాస్ట్‌లపై ఫోకస్

## సూపర్ ఎల్ నినో సమయంలో ప్రతి నీటి బొట్టు విలువైనదే....

- రాష్ట్రంలోని సాగునీటి పరిస్థితులపై చర్చించిన నేతలు
- నీటి ఎద్దడిపై రైతుల్లో అవగాహన కల్పించాలన్న పవన్
- నీటి ఎద్దడిపై రైతుల్లో అవగాహన కల్పించడంతో పాటు, ప్రత్యామ్నాయ సాగు మార్గాలపై దృష్టి సారించాలి
- రైతుల ఆందోళనను తగ్గించేందుకు అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు కూడా బాధ్యత తీసుకోవాలి



అమరావతి: రాష్ట్రంలో సూపర్ ఎల్‌నినో ప్రభావం వల్ల నెలకొన్న సాగునీటి కొరతపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి నీటి బొట్టు ఎంతో అమూల్యమైనదని, కాలువల్లో పూడిక తీత, గట్ల లీకేజీల నివారణ వంటి తక్షణ చర్యల ద్వారా మిగతా 2 లో

## భోగాపురం నుంచి రూ.17,900 కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం

- భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించనున్న ప్రధాని
- నేడు మోదీ చేతుల మీదుగా భోగాపురం ఎయిర్ పోర్ట్ ప్రారంభోత్సవం... పీఎంఓ అధికారిక ప్రకటన విడుదల
- ఆగస్టు 1న ఏపీ, కర్ణాటక రాష్ట్రాల్లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన
- విశాఖలో సెమీకండక్టర్ ప్లాంట్‌తో పాటు పలు విద్యుత్, జాతీయ రహదారుల ప్రాజెక్టులకు శంకుస్థాపన
- ఏపీ పర్యటన అనంతరం కర్ణాటకకు పయనం






అమరావతి/హైదరాబాద్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు (ఆగస్టు 1) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఏపీలో సుమారు రూ.17,900 కోట్లకు పైగా విలువైన పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టులకు మిగతా 2 లో





## రాహుల్ గాంధీ అందుకే ప్రజలతో కనెక్ట్ కాలేకపోతున్నారు: విజయసాయిరెడ్డి

- రాహుల్ గాంధీపై విజయసాయిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు
- రాహుల్ హిందీ.. ఇంగ్లీష్ నుంచి అనువదించినట్లు ఉంటుందని విమర్శ
- ఇంగ్లీష్‌లో ఆలోచించి హిందీలో మాట్లాడతారంటూ వివరణ
- ప్రజల భాషలో మాట్లాడలేకపోవడమే రాహుల్ బలహీనత అని వ్యాఖ్య




## టేకాఫ్‌కు ఉత్తరాంధ్ర సిద్ధం


- మోదీజీ మీ రాకకోసం ఎదురుచూస్తున్నాం: చంద్రబాబు
- "నేడు భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నాం
- ఇది దేశ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో మరో కీలక మైలురాయి"
- ప్రధాని పోస్ట్‌ను సీఎం చంద్రబాబు షేర్ చేశారు
- "ఉత్తరాంధ్ర టేకాఫ్‌కు సిద్ధంగా ఉంది. మోదీజీ.. మీ రాక కోసం ఎదురు చూస్తున్నాం"





అమరావతి: భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. దీన్ని ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో మోదీ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. "నేడు భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని

## ఏపీలో 'సర్' ముసాయిదా ఓటరు జాబితా విడుదల.. నియోజకవర్గాల వారీగా వివరాలివీ..



- 3.71 కోట్ల మంది ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించారు
- మొత్తం 4.16 కోట్ల ఓటర్లలో 89.22 శాతం మంది ఫారాలు ఇచ్చారు
- 15.22 లక్షల మందిని మృతులుగా గుర్తించారు
- 22.30 లక్షల మంది శాశ్వతంగా మారినట్లు లేదా గైర్హాజరైనట్లు నిర్ధరించారు

## పేపర్ లీక్‌లపై కేంద్రం ఉక్కుపాదం..



- 8 రాష్ట్రపతి ఆమోదం లభించిన వెంటనే అమల్లోకి చట్టం
- 8 గరిష్ఠంగా రూ.10 కోట్ల జరిమానా
- 8 జైలు శిక్ష, ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా విచారణ
- 8 ఎన్‌టీఏపై ప్రతిపక్షం విమర్శలు
- 8 సమగ్ర సంస్కరణలపై కొనసాగుతున్న డిమాండ్

## ఉగ్రరూపం దాల్చిన గోదావరి.. భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ!



- 8 ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో గోదావరి ఉగ్రరూపం
- 8 భద్రాచలం వద్ద 44 అడుగులకు చేరుకున్న నీటిమట్టం
- 8 లంక గ్రామాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు



## రేషన్ కార్డుదారులకు ఊరట.. ఈ-కేవైసీ గడువు పెంపు

రేషన్ ఈ-కేవైసీ గడువు

ఆగస్టు 31 వరకు పొడిగింపు

రాష్ట్రవ్యాప్తంగా కొత్త గడువు అమలు

భారీ వర్షాల నేపథ్యంలో

ప్రభుత్వ నిర్ణయం

ఈ-కేవైసీ లేకున్నా

మూడు నెలల రేషన్ పంపిణీ

శనివారం నుంచి

ఒకేసారి సరకుల పంపిణీ

సమీప రేషన్ దుకాణంలో ఈ-కేవైసీ

పూర్తి చేసుకునే అవకాశం

# మోదీ చేసిన అప్పు రూ.151 లక్షల కోట్లు

### పనితీరు కనబరిచినందుకు రాజీనామా చేయాలా?

- ★ విద్యాశాఖ మంత్రిగా రేవంత్ వైదొలగాలని కొందరు అంటున్నారు
- ★ నర్సరీ నుంచి 12వ తరగతి వరకు బ్రేక్‌ఫాస్ట్ ఇస్తున్నందుకా?
- ★ టీచర్ల నియామకం, పదోన్నతులు సక్రమంగా నిర్వహించినందుకా?
- ★ ఫిన్‌లాండ్, జర్మనీలో పర్యటించిన టీచర్లతో ముఖాముఖిలో సీఎం రేవంత్‌రెడ్డి
- ★ 2034 వరకు ప్రజా ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని వెల్లడి



హైదరాబాద్: స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచి 2014 వరకు ప్రధానులుగా ఉన్నవాళ్లు చేసిన మొత్తం అప్పు రూ.50 లక్షల కోట్లు అని సీఎం రేవంత్ అన్నారు. 2014 నుంచి 2026 వరకు ప్రధాని మోదీ చేసిన అప్పు రూ.151 లక్షల కోట్లు అని చెప్పారు. ఇప్పటి వరకు దేశంపై ఉన్న మిగతా 2 లో

## పోరాటాలను అక్రమ కేసులు ఆపలేవు నాంపల్లి కోర్టుకు హాజరైన కేటీఆర్



- ఫార్ములా-ఈ రేసు కేసుకు సంబంధించి కోర్టు విచారణకు హాజరైన కేటీఆర్
- తదుపరి విచారణకు ఆగస్టు 25కి వాయిదా వేసిన కోర్టు
- పెద్ది సుదర్శన్ రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొనేందుకు బయల్దేరిన కేటీఆర్

# హన్మకొండలో డ్రంకెన్ అండ్ డ్రైవ్: 13 మందికి జరిమానా విధించిన కోర్టు

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో జూలై 31:** వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీమతి ఎన్. శ్వేత గారి పర్యవేక్షణలో హన్మకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 13 మందిపై కేసులు నమోదు చేసి, శుక్రవారం (31/07/2026) మేజిస్ట్రేట్ కే. రాజశేఖర్ రెడ్డి ఎదుట హాజరుపరిచారు. కేసులను విచారించిన మేజిస్ట్రేట్, డ్రంకెన్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 13 మందికి కలిపి మొత్తం ?20,700 జరిమానా విధించారు. అలాగే, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ముగ్గురు (03) వ్యక్తులను కూడా కోర్టులో హాజరు పరచగా, వారికి ?1,200 జరిమానా విధిస్తూ న్యాయ మూర్తి తీర్పునిచ్చారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: సిఐ ప్రవీణ్ కుమార్ "మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల తమప్రాణాల తో పాటు ఇతరుల ప్రాణాల ను కూడా ప్రమాదంలో పడేసినట్లు అవుతుంది. ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తప్పవు." కె. ప్రవీణ్ కుమార్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, హన్మకొండ ట్రాఫిక్.

# ఆగస్టు 3లోపు ఎస్ఐఆర్ పూర్తి చేయండి

## ఓటు హక్కు పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత: ఎలిమినేటి నర్సింహ్మారెడ్డి

## ఓటర్లలో చైతన్యం కోసం ఆటో ప్రచార రథాలకు శ్రీకారం



**తుర్కయంజాల్ :**ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియకు ఆగస్టు 3 చివరి గడువు కావడంతో ప్రతి అర్హ ఓటరు తప్పనిసరిగా ఈ ప్రక్రియలో పాల్గొని తమ ఓటు హక్కును కాపాడుకోవాలని బీజేపీ జీహెచ్ఎంసీ 53, 56 డివిజన్ అధ్యక్షుడు ఎలిమినేటి నర్సింహ్మారెడ్డి పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు డివిజన్ పరిధిలో ఆటో ప్రచార రథాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను చైతన్యవంతులను చేసే లక్ష్యంతో ఈ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రజలందరూ స్పందించి ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొలను రవీందర్, మాడుగుల బాలకృష్ణ, శేఖర్ రెడ్డి తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాచారంలో సిద్ధి వినాయక రియల్ ఎస్టేట్ కార్యాలయం ప్రారంభం

## ఎమ్మెల్యే రంగారెడ్డి





**యాచారం .** యాచారం మండలంలో మార్కెట్ డైరెక్టర్ మస్కు నరసింహ, సిద్ధి వినాయక రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రియల్ ఎస్టేట్ రంగంలో ఎంతో అభివృద్ధి చెందాలని మస్కు నరసింహ ను ఎమ్మెల్యే ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, గులాం అక్బర్, బిల్ల కంటి శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోటె శ్రీశైలం, లిక్కి శ్రీనివాస్ రెడ్డి, లిక్కి సుధాకర్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, ఎడెల్లి యాదయ్య, డీలర్ యాదయ్య, వరికుప్పల సుధాకర్, సర్పంచ్ మస్కు అనిత శరణం, ఉప్పల్ భాస్కర్, రెడ్డి బ్రదర్స్, మహమ్మద్ పాషా, రమావత్ రాజేందర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ దోమల రమేష్‌కు బీసీ పద్మశాలి సంఘం ఘన సన్మానం

## నేటి ప్రభాత సూర్య మంచిర్యాల జిల్లా ప్రతినిధి



**మంచిర్యాల, జూలై 31:** ఇటీవల రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మంచిర్యాల వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్‌గా నియమించిన మంచిర్యాల పట్టణానికి చెందిన బీసీ సంఘాల నాయకుడు, పద్మశాలీయుల ముద్దుబిడ్డ, సిటీ కేబుల్ అధినేత శ్రీ దోమల రమేష్‌కు జిల్లా బీసీ పద్మశాలి సంఘం నాయకులు ఘనంగా ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు దోమల రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి, శాలువాతో సత్కరించి నూతన బాధ్యతల స్వీకరణకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ, ప్రజాసేవ పట్ల అంకితభావంతో పనిచేస్తున్న దోమల రమేష్ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు విశేష సేవలు అందించాలని ఆకాంక్షించారు. అలాగే ఆయనను మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్‌గా నియమించేందుకు కృషి చేసిన మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, జిల్లా బీసీ పద్మశాలి సంఘం నాయకులు చిందం మొగిలి, అడిచర్ల సాగర్, 45వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమలు సునీల్, లక్ష్మయ్య, దేవసాని కుమారస్వామి, కామ రమేష్ బాబు, బుర్ల లక్ష్మయ్య, ఎలిగేటి రాజేశం, బాపు తదితరులు పాల్గొని దోమల రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం

# పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణం: తెలంగాణ ఉద్యమంలో పెద్ది చెరిపేయలేని ముద్ర

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో జూలై 31 :** బీఆర్ఎస్ నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అకాల మరణం చెందారు. తీవ్ర అస్వస్థతతో ఈ నెల 26న హనుమకొండలోని రోహిణి ఆస్పత్రిలో చేరిన ఆయన ను, మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని యశోదా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన కన్నుమూశారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతితో ఉద్యమకారులు, పార్టీ శ్రేణులు కన్నీరు మున్నీరవు తున్నారు. రాజకీయాలకు అతీతంగా పలువురు ప్రముఖులు, వివిధ పార్టీల నేతలు ఆయనకు సంతాపాన్ని తెలియజేస్తూ నివాళులర్పించారు.

**మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర**

మలిదశ తెలంగాణ మలిసంధ్యా సమయంలో పెద్ది సుదర్శన్‌రెడ్డి చూపిన చొరవ, పోరాట పటిమ అత్యంత కీలకమైనది. నర్సంపేట నియోజకవర్గాని కే కాకుండా ఉమ్మడి వరంగల్ జిల్లా టీఆర్ఎస్ (ప్రస్తుతం బీఆర్ఎస్) అధ్యక్షుడిగా ఎనిమిది సంవత్సరాల పాటు సుదీర్ఘ సేవలు అందించారు. ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలను మమేకం చేస్తూ, చురుగ్గా పాల్గొనేలా సమాయత్తం చేశారు. రాజకీయ జేఏసీ ఆధ్వర్యం లో నిర్వహించిననిరసనలు, ధర్నాల్లో ఆయన ముందు పీఠిన నిలిచారు. ఉద్యమ సమయంలో ఎన్నో పోలీసు కేసులు, జైలు నిర్బంధాలు, లాఠీ దెబ్బలను సైతం భరించారు. ఉద్యమ స్ఫూర్తి తో నిరంతరం శ్రమిస్తూ, తన జీవితాన్ని తెలంగాణ రాష్ట్ర సాధనకే అంకితం చేశారు. వరంగల్‌లో చారిత్రాత్మకంగా నిర్వహించిన 'వరంగల్ గర్జన' బహిరంగ సభ విజయవంతం కావడంలో పెద్ది కీలక పాత్రపోషించారు.

**గులాబీ అధినేత కేసీఆర్‌కు నమ్మిన బంటు**

2001లో కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని స్థాపించిన తొలి రోజుల్లోనే పెద్ది సుదర్శన్‌రెడ్డి పార్టీలో చేరారు. అప్పటి నుండి చివరి శ్వాస వరకు ఆయన బీఆర్ఎస్ సిద్ధాంతాలకే కట్టుబడి ఉన్నారు. గులాబీ అధినేత కేసీఆర్‌కు అత్యంత నమ్మక మైన బంటుగా గుర్తింపు పొందారు. ఉమ్మడి జిల్లా పరిధిలో పార్టీకి ఏ కష్టం వచ్చినా, ఏ కార్యక్రమమైనా ముందుండి నడిపించారు.

**ఆప్త సహచరున్ని కోల్పోయా : కేసీఆర్**

"నేను ఒక ఆప్త మిత్రున్ని, తెలంగాణ ఉద్యమ సహచరున్ని కోల్పోయాను" అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి,పార్టీ కార్యకర్త లకు తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ, పెద్ది కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**ఉద్యమంలో 'పెద్ద' పాత్ర మరువలేనిది : సీఎం రేవంత్ రెడ్డి**

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. తెలంగాణ ఉద్యమంలో పెద్ది పోషించిన పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలిపారు.

**ప్రత్యేక రాష్ట్రం వచ్చాకే వివాహం**

తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా పనిచేసిన పెద్ది, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాతే వివాహంచేసుకోవా లని నిశ్చయించుకున్నారు. 2018 మార్చి 28నతిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామిసన్నిధి లో గులాబీ అధినేత కేసీఆర్ సమక్షంలో ఆయన వివాహం జరిగింది. ఆయనకు భార్య లక్ష్మిప్రసన్న (స్వప్న) మరియు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

**రాజకీయ ప్రస్థానం & ఉద్యమ ప్రయాణం**

**జననం:** వరంగల్ జిల్లా నల్లబెల్లి గ్రామంలో 1974 ఆగస్టు 6న జన్మించారు.

**తొలి అడుగులు:** కాంగ్రెస్ అనుబంధ సంస్థ NSUI, యువజన కాంగ్రెస్ మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాజకీయ ప్రయాణం ప్రారంభించారు.

**పార్టీ చేరిక:** 2001లో కేసీఆర్ పిలుపుతోటీఆర్ఎస్ పార్టీలో చేరి తుది శ్వాస వరకు కొనసాగారు.

**బాధ్యతలు:** జెడ్పీటీసీగా, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ (ఏపీ డెయిరీ డెవలప్ మెంట్ / ఇడీ ఫోర్ బీదర్) పదవుల్లో పనిచేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా టీఆర్ఎస్ కన్వీనర్‌గా, జిల్లా అధ్యక్షుడిగా సుదీర్ఘ సేవలు అందించారు.

**ఎమ్మెల్యేగా సేవలు:**

2014లో నర్సంపేట నుండి పోటీ చేసి ఓటమి పాలైనప్పటికీ నియోజక వర్గాన్ని వదల్లేదు.

2018 శాసనసభ ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించి 2023 వరకు ఎమ్మెల్యేగా కొనసాగారు.

2023 ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ, నిరంతరం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు.



# మడికొండలో యువకుడిపై దారుణ దాడి మాట్లాడుదామని పిలిచి ఐదుగురి వైల్డ్ ఎటాక్!

## ప్రాణ భయంతో పరుగులు తీసి పీఎస్‌లో తంచిన బాధితుడు

## ఎంజీఎంలో చికిత్స.. సీఐ కౌన్సెలింగ్ ఇచ్చినా మారని పరిస్థితిపై విమర్శలు

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో జూలై 31 :** మాట్లాడుదామనిపిలిచారు. క్షణాల్లో చుట్టుముట్టారు ముందస్తు పథకం ప్రకారమే ఐదుగురు వ్యక్తులు కలిసి ఓ యువకుడిపై దారుణంగా దాడికి తెగబడ్డారు. ఈ ఘటన వరంగల్ జిల్లా కాజీపేట మండలం మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర కలకలం రేపింది.అసలేం జరిగింది బాధితుడు మరియు కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మడికొండ రొట్టెబండ కాలనీకి చెందిన పల్లపు అశోక్ (తండ్రి: కుమారస్వామి) జులై 30 రాత్రి తన వ్యక్తిగత పని ముగించుకుని




ఇంటికి తిరిగి వస్తున్నాడు. ఆ సమయం లో ఎత్తరి జానీ, వల్లెపు సంపత్, వల్లెపు వంశీతో పాటు మరో ఇద్దరు అశోక్‌ను కొంచెంమాట్లాడాలి అని పిలిచారు. ప్లాన్ ప్రకారమే ముందస్తుగా సిద్ధమైన ఆ ఐదుగురు ఒక్కసారిగా అశోక్‌పై దాడికి పాల్పడ్డారు.

**ప్రాణాలతో బయటపడి సీదా పీఎస్‌కు..**

దాడి తీవ్రతరం కావడంతో బాధితుడు అశోక్ చాకచక్యంగా వ్యవహరించి, వారి బారి నుంచి ప్రాణాల తో తప్పించుకున్నాడు. తీవ్ర గాయాలతోనే నేరుగా మడికొండ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదు చేశాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే అతడిని వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అశోక్ అక్కడ చికిత్స పొందుతున్నాడు.


**పోలీసుల హెచ్చరికలకేదీ విలువ?**

రెండు రోజుల క్రితమే స్థానిక సీఐ ఆధ్వర్యంలో రౌడీ షీటర్లు, పాత నేరస్తులకు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించిన 48 గంటల్లోనే ఈ దాడి జరగడం గమనార్హం.

**కేసు నమోదు-దర్యాప్తు వేగవంతం**

ఇటీవల వరంగల్ కమిషనరేట్ పరిధిలో వరుసగా దాడులు జరుగు తుండటంతో స్థానిక ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. బాధితుడి ఫిర్యాదు మేరకు మడికొండ పోలీసులు కేసు నమోదు చేసి

# వరంగల్ న్యాయ మౌలిక వసతులపై పార్లమెంట్‌లో ఎంపీ కడియం కావ్య ప్రశ్న: సమాధానమిచ్చిన కేంద్రం



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో జూలై 31:** వరంగల్ జిల్లాలో న్యాయ మౌలిక వసతుల అభివృద్ధి, ఈ-కోర్టుల విస్తరణ, నూతన కోర్టు భవనాల నిర్మాణం మరియు డిజిటల్ న్యాయ సేవల పురోగతిపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో కేంద్రాన్ని ప్రశ్నించారు. జిల్లా పరిధిలో న్యాయ వ్యవస్థ బలోపేతా నికి కేంద్ర ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం, పూర్తయిన మరియు ప్రస్తుతం పురోగతిలో ఉన్న ప్రాజెక్టులు, ఈ-కోర్టుల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై ఆమె స్పష్టమైన వివరాలను కోరారు. ఎంపీ కడియం కావ్య లేవనెత్తిన ప్రశ్నలకు కేంద్ర వర్గాలు సానుకూలంగా స్పందిస్తూ లిఖితపూర్వక సమాధానాన్ని ఇచ్చాయి. మూడేళ్లలో రూ.11.16 కోట్ల విడుదల: కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ఎంపీ ప్రశ్నకు కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ సమాధానమిస్తూ జిల్లా మరియు సబ్‌ఆర్డినేట్ కోర్టులలో మౌలిక వసతుల కల్పన దిశగా రాష్ట్ర ప్రభుత్వాలపై ఆర్థికభారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం 1993-94 నుంచే ప్రత్యేక 'కేంద్ర ప్రాయోజిత పథకాన్ని' అమలు చేస్తోందని వెల్లడించారు. ఈ పథకం కింద తెలంగాణ రాష్ట్రానికి గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో రూ.11.16 కోట్ల నిధులను విడుదల చేసి, వాటి వినియోగాన్ని పూర్తి చేసినట్లు కేంద్రం స్పష్టం చేసింది.

**కేటాయించిన నిధుల వివరాలు:**

2024-25 ఆర్థిక సంవత్సరం :1.96 కోట్లు

2025-26 ఆర్థిక సంవత్సరం: 9.20 కోట్లు

2026-27 ఆర్థిక సంవత్సరం: 15.79 కోట్ల నిధులకు మదర్ శాంక్షన్ మంజూరు. ప్రజలకు వేగవంతమైన,పారదర్శక మైన న్యాయం అందాలి: ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, సామాన్య ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన న్యాయ సేవలు అందాలంటే కోర్టుల లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు మెరుగైన మౌలిక వసతులు ఎంతో అవసరమని నొక్కి చెప్పారు. "ఈ-కోర్టుల ఫేజ్-3 కింద వరంగల్ జిల్లాకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి. డిజిటల్ సేవల విస్తరణ, ఈ-సేవా కేంద్రాల ఏర్పాటు మరియు ఆధునిక వీడియో కాన్ఫరెన్సింగ్ సదుపాయాలు కల్పించడం వల్ల బాధితులకు, ప్రజలకు న్యాయ సేవలు వేగంగా చేరువవుతాయి. కోర్టుల ఆధునికీకరణతో

# అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్, హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేయాలి"

## టిడబ్ల్యూజేఎఫ్ ఇబ్రహీంపట్నం

## నియోజకవర్గ అధ్యక్షుడు సిలివేరు యాదగిరి

**తుర్కయంజాల్ /:**అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం ఎలాంటి జాప్యం లేకుండా అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షుడు సిలివేరు యాదగిరి డిమాండ్ చేశారు. తుర్కయంజాల్ జర్నలిస్టు కాలనీలో శుక్రవారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తొలి విడత అక్రిడేషన్ కార్డుల పంపిణీ పూర్తయినా పలువురు అర్హులైన జర్నలిస్టులకు చిన్నచిన్న కారణాలు చూపుతూ కార్డులు నిలిపివేయడం సరికాదన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం కేటాయించాలని, వినోభానగర్, సీతారాంపేట జర్నలిస్టు కాలనీల సమస్యలను పరిష్కరించి పట్టాల పంపిణీ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. స్థలం ఉన్న జర్నలిస్టులకు ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని కోరారు. కార్యదర్శి పల్లాటి జగన్ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధన కోసం సంఘం మరింత బలోపేతంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలోరాష్ట్ర కమిటీ సభ్యుడు దుబ్బాక యాదయ్య,జిల్లా ఉపాధ్యక్షుడు బోడ మణికుమార్ జిల్లా కమిటీ సభ్యులు పంది క్రాంతికుమార్, వెంకటేష్, అంజి, జబ్బారు



కుమార్, పంది శ్రీనివాస్, గుండెమోని శివ, ఎర్ర లింగం, నలపరాజు సైదులు, అలంపల్లి రవీందర్, కందుకూరి నాగేష్, జోగు ఆంజనేయులు, గిరికాంత్, తులసిగారి దేవరాజ్, కంబాలపల్లి బాల్‌రాజ్, నల్లోల రవీందర్, మట్టా రమేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, నల్లవెల్లి కార్తీక్, గండికోట కృష్ణ, భీంపాక మల్లేష్, మల్లెల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

**హాజరైన ఉన్నతాధికారులు**

ఈ సన్మాన కార్యక్రమంలో వరంగల్ అదనపు డీసీపీలు ప్రభాకర్ రావు, సురేష్ కుమార్, శ్రీనివాస్, ఆర్ఐ సతీష్, ఆర్.ఎస్.ఐ శ్రవణ్ తో పాటు పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు, కమిషనరేట్ పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విధుల నుండి పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులకు సీపీ శ్వేత ఐపీఎస్ ఘన సత్కారం




**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో జూలై 31:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలం పాటు సేవలందించి పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల ను వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీమతి ఎన్. శ్వేత ఐపీఎస్ శుక్రవారం ఘనంగా సత్కరించారు. కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించి న ప్రత్యేక సన్మాన కార్యక్రమంలో సీపీ వారిని శాలువాలతో కప్పి, జ్ఞాపికల ను అందజేసి అభినందించారు. పదవీ విరమణ పొందిన వారిలో సబ్ ఇన్స్పెక్టర్లు (SI) అలీం హుస్సేన్, సీతారాములు, ఏఆర్ ఏఎస్ఐ వెంకన్న, మరియు హెడ్ కానిస్టేబుల్ నర్సింగం ఉన్నారు. కుటుంబ సహకారం ప్రశంసనీయం: సీపీ శ్వేత ఐపీఎస్ ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన అధికారు లు మరియు వారి కుటుంబ సభ్యులను ఉద్దేశించి సీపీ శ్వేత మాట్లాడారు. "పోలీస్ అధికారులు రాత్రింబవళు తమ విధుల్లో రాణించడంలో వారి కుటుంబ సభ్యుల నిరంతర సహకారం అత్యంత కీలక మైనది. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోలీస్ సిబ్బంది చేసిన త్యాగాలు, అందించిన సేవల వల్లే నేడు రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం నెల కొని, తెలంగాణ అభివృద్ధి పథంలో పయనిస్తోంది."

**ఎన్. శ్వేత ఐపీఎస్, వరంగల్ పోలీస్ కమిషనర్.**

అలాగే, సుదీర్ఘ సర్వీస్ పూర్తి చేసుకున్న అధికారులు ఇకపై కుటుంబంతో సమయం గడుపుతూ, ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని సీపీ సూచించారు. పదవీ విరమణ తర్వాతమానసిక, శారీరక ఉల్లాసానికిఅనువైన ఏదైనా సద్వ్యాపకాన్ని ఎంచుకుని నూతన జీవన ప్రయాణాన్ని సంతోషంగా సాగించాలని కోరారు.

**హాజరైన ఉన్నతాధికారులు**

ఈ సన్మాన కార్యక్రమంలో వరంగల్ అదనపు డీసీపీలు ప్రభాకర్ రావు, సురేష్ కుమార్, శ్రీనివాస్, ఆర్ఐ సతీష్, ఆర్.ఎస్.ఐ శ్రవణ్ తో పాటు పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు, కమిషనరేట్ పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోడిగుడ్డు పెంకులతో ఇన్ని లాభాలా తెలిస్తే అస్సలు పడేయరు!

**కోడి గుడ్డు పొట్టును తింటారు అంటే మీరు నమ్ముతారు. అస్సలూ నమ్మరని మాకు తెలుసు. కానీ ఇక్కడ చెప్పబోయే విషయాలు తెలుసుకున్నాక.. మీకు తెలియకుండానే మీరు కోడి గుడ్డు పొట్టును తింటున్నారనే విషయం మీకు అర్థమవుతుంది. అవును చాలా మంది వేస్ట్‌గా పడేసి కోడి గుడ్డు పొట్టు వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయట. అవేంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం.**



ఆకుకూరలు, పండ్లు, పండ్ల రసాలు, డ్రై ఫ్రూట్స్, డ్రై నట్స్ వంటివి సూక్ష్మ పోషకాలకు ఎలాగైతే మన ఆరోగ్యానికి ప్రయోజనాలను అందిస్తాయో.. కోడిగుడ్డు పెంకుల కూడా అలానే అందిస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అవును కోడిగుడ్డు లోపలి పదార్థం కంటే పెంకులలో 27 రకాల ఖనిజాలు అధికంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. ఫార్మాస్యూటికల్ క్యాల్షియం టాబ్లెట్లలో ఉండే లైమ్‌స్టోన్ లేదా డోలమైట్ కంటే, శుభ్రం చేసి, ఎండబెట్టి పొడి చేసిన కోడిగుడ్డు పెంకులో శరీరానికి అవసరమైన క్యాల్షియం ఉంటుందంటున్నారు. ఈ శుభ్రం చేసిన పొడిని 1/4 టీస్పూన్ చొప్పున ఫ్రూట్ జ్యూస్‌లో లేదా సాంబార్‌లో కలుపుకొని రోజుకు ఒకటి నుండి మూడు సార్లు తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన క్యాల్షియం అందుతుందని ఆయన సూచించారు.

కోడి గుడ్డు పొట్టు వల్ల కలిగే ప్రయోజనాలు కాల్షియం సప్లిమెంట్ చాలా మంది కోడి గుడ్డు పెంకులను మంచివి కాదని పాడేస్తూ ఉంటారు. కానీ దీనిని ఎండబెట్టి శుభ్రం చేసి, పొడిగా చేసి ఉపయోగించడం వల్ల ఇది కాల్షియం సప్లిమెంట్‌గా పనిచేస్తుందని చాలా మందికి తెలియదు. నిపుణుల ప్రకారం కేవలం సగం గుడ్డు పెంకు పొడి ఒక యువకుడికి శరీరానికి అవసరమైన 1,000 ఎమ్జి రోజువారీ కాల్షియం లభిస్తుంది. ఎముకల బలం కోడిగుడ్డు పెంకులో ఉండే పోషాలు ఆస్టియోపోరోసిస్, వంటి సమస్యలను తగ్గించి, ఎముకల సాంద్రతను పెంచడానికి ఎంతగానో సహాయపడుతాయట.

పళ్ల సంరక్షణ కోడిగుడ్డు పెంకులు మన పంటి ఆరోగ్యానికి కూడా ఎంతగానో ఉపయోగపడుతాయట. దీనిలోని ఉండే ఖనిజాలు దంతాల ఎనామెల్‌ను బలోపేతం చేయడంలో ఎంతో అద్భుతంగా పనిచేస్తాయట. మొక్కలు ,వ్యవసాయానికి గుడ్డు పెంకులలో కాల్షియంతో పాటు మెగ్నీషియం, పొటాషియం వంటి పోషకాలు కూడా పుష్కలంగా ఉంటాయి. వీటిని పొడి చేసి మొక్కల మొదళ్లలో వేయడం వల్ల మొక్కలు ఆరోగ్యంగా త్వరగా పెరుగుతాయి. అలాగే ఇవి నేలలోని ఆమ్ల గుణాన్ని తగ్గించి, మట్టిలో సారాన్ని పెంచుతాయి, పెంకుల పొడిని మొక్కల చుట్టూ చల్లడం ద్వారా నత్తలు, ఇతర కీటకాలు మొక్కల దగ్గరికి రాకుండా చేస్తాయి.

జాగ్రత్తలు:

ప్రయోజనాలు ఉన్నాయి కదా అని పెంకులను ఎలా పడితే అలా ఉపయోగించడం ప్రమాదం. పెంకులను నేరుగా ఉపయోగించకుండా వాటిపై ఉండే సాల్మోనెల్లా వంటి బ్యాక్టీరియాను తొలగించడానికి వాటిని కనీసం 10 నిమిషాల పాటు బాగా ఉడకబెట్టి, ఆ తర్వాత ఎండబెట్టి పొడి చేసుకోవాలి. అప్పుడే వీటిని ఉపయోగించాలి. ఒక వేళ మీరు దీనిని ఆహారంలో సప్లిమెంట్‌గా తీసుకుంటే కచ్చితంగా ముందు వైద్యులను సంప్రదించండి.

# బీపీకంట్రోల్లో ఉండాలా - ఈ టిప్స్ పాటిస్తే సహజంగానే అదుపులో!

**అధిక రక్తపోటు నియంత్రణలో ఉండాలా – పలు సింపుల్ టిప్స్ సూచిస్తున్న నిపుణులు!**



హైపర్‌టెన్షన్ అనేది ఒక దీర్ఘకాలిక వ్యాధి. ప్రస్తుతం దీనివల్ల ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇందుకు శారీరక శ్రమలేకపోవడం, ఉప్పు అధికంగా తీసుకోవడం, ఒబెసిటీ, నిద్రలేమి, ఒత్తిడి వంటివి ప్రధాన కారకాలుగా చెప్పుకోవచ్చు. దీనివల్ల గుండె సంబంధ వ్యాధులు, కిడ్నీ సమస్యలు వంటి ప్రాణాంతక వ్యాధుల బారినపడే అవకాశము లేకపోలేదు. కాబట్టి, ఎప్పటికప్పుడు బీపీ చెక్ చేయించుకుంటూ, డాక్టర్ సలహాలు పాటిస్తే అదుపులో ఉంచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!

ఒకే సమయానికి పడుకోవడం, లేవడం :

ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోవడం, మేల్కొనడం అలవాటు చేసుకోవాలని డాక్టర్లు సూచిస్తుంటారు. సరైన నిద్ర నియమావళిని పాటించని వారితో పోలిస్తే, ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రించి, మేల్కొనే వారిలో బీపీ అదుపులో ఉండే అవకాశం ఎక్కువగా ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి. ప్రశాంతమైన నిద్ర కోసం అనుకూలమైన వాతావరణం ఏర్పరచుకోవడం, గది ఉష్ణోగ్రత చల్లగా ఉండేలా చూసుకోవాలంటున్నారు నిపుణులు. అలాగే, నిద్రపోయే ముందు గది వెలుతురు తగ్గించుకోవడం, మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు.

డాష్ డైట్ :

ఆరోగ్యకరమైన ఆహారం బీపీ నియంత్రణలో ఉంచుకునేందుకు సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. డాష్ ఆహారం అధిక రక్తపోటు కోసం ఉత్తమ ఆహారంగా పేరు పొందిందని అధ్యయనం పేర్కొంది. డాష్ డైట్ ప్రధానంగా ఉప్పు, చక్కెర, అధిక కొవ్వు ఉన్న పాల పదార్థాలు, నూనె వస్తువులను తగ్గించడంపై దృష్టి పెడుతుందంటున్నారు నిపుణులు. ఈ డైట్ లో పండ్లు, చేపలు, తక్కువ కొవ్వు లేదా కొవ్వు లేని పాల పదార్థాలు, తృణధాన్యాలు, కూరగాయలు, పప్పుధాన్యాలు వంటివి ఉంటాయని చెబుతున్నారు.

క్రమం తప్పకుండా వ్యాయామం :

వారానికి కనీసం 150 నిమిషాల పాటు మధ్యస్థ స్థాయి శారీరక శ్రమ చేయాలంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో చురుకైన నడక, జాగింగ్, సైక్లింగ్, యోగా, వెయిట్ లిఫ్టింగ్ లేదా మీకు ఆసక్తి ఉన్న ఏదైనా కార్యాచరణను ఎంచుకోవచ్చని సూచిస్తున్నారు. తద్వారా, శారీరకంగా చురుకుగా ఉండటంతో పాటు బీపీ నియంత్రణలో ఉంటుందని చెబుతున్నారు. అంతేకాదు, అదనపు శక్తి లభిస్తుందని, మానసిక స్థితి మెరుగుపడుతుందని, గుండె సంబంధిత వ్యాధుల ముప్పు తగ్గుతాయని పేర్కొంటున్నారు. క్రమం తప్పకుండా ఏరోబిక్ వ్యాయామం చేయడం వల్ల అధిక రక్తపోటు 5 నుంచి 8 ఎఎ ఎస్త్ర వరకు తగ్గుతుందని అధ్యయనం పేర్కొంది.

ఒత్తిడి :

దీర్ఘకాలిక ఒత్తిడి.. నిద్రలేమి, అధిక రక్తపోటు, గుండెపోటు లేదా స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుందని జవత్‌వతీ అధ్యయనం పేర్కొంది. ఈ క్రమంలో ప్రతిరోజూ వ్యాయామం, ధ్యానం, యోగ, 7 గంటలు నిద్రపోవడం, నచ్చిన పనులు చేయడం వల్ల ఒత్తిడిని జయించవచ్చంటున్నారు నిపుణులు.

టైంకి మందులు వేసుకోవడం :

జీవనశైలి మార్పులు మందులకు ప్రత్యామ్నాయం కాదంటున్నారు నిపుణులు. బీపీని నియంత్రణలో ఉంచుకోవడానికి డాక్టర్ ఇచ్చిన సూచనలను తప్పనిసరిగా పాటించాలని పేర్కొంటున్నారు. అలాగే, తరచు బీపీ పరీక్షించుకోవడం, డాక్టర్ సూచించిన విధంగా మందులను క్రమం తప్పకుండా వాడాలని పేర్కొంటున్నారు.

ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.ద

# ఆక్యుపంక్చర్ థెరపీతో మధుమేహానికి చెక్ పెట్టవచ్చా..

# తాజా పరిశోధనలు ఏం చెబుతున్నాయి..

సాక్షి లైఫ్ :

చిన్నాపెద్దా తేడా లేకుండా ఈ రోజుల్లో ప్రతి ఒక్కరినీ వేధిస్తున్న ఆరోగ్య సమస్యల్లో మధుమేహం (డయాబెటిస్) ముందు వరుసలో ఉంది. రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవడానికి చాలా మంది మందులు, ఇన్సులిన్ ఇంజెక్షన్లు తీసుకుంటున్నారు. అయితే, ఆధునిక చికిత్సలతో పాటు 'ఆక్యుపంక్చర్' వంటి ప్రత్యామ్నాయ వైద్య విధానాలు మధుమేహ నియంత్రణలో సహాయపడతాయా అనే ప్రశ్న చాలామందిలో ఉంది. దీనిపై తాజా పరిశోధనా ఫలితాలు ఏం చెబుతున్నాయో తెలుసుకుందాం..

పరిశోధనల్లో..

టైప్ 2 డయాబెటిస్ నిర్వహణలో ఆక్యుపంక్చర్ థెరపీ సానుకూల ప్రభావాన్ని చూపుతుందని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఆక్యుపంక్చర్ ద్వారా గ్లూకోజ్ స్థాయిల మెరుగు పరుచవచ్చు. శరీరంలోని నిర్దిష్ట పాయింట్ల వద్ద సన్నని సూదులను గుచ్చడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు మెరుగవుతున్నట్లు కొన్ని అధ్యయనాలలో తేలింది.

# మోనోపాజ్ తర్వాత 'క్యాన్సర్ ముప్పు'! - స్క్రీనింగ్ తప్పనిసరంటున్న నిపుణులు!

**మహిళల్లో 40 దాటిన తర్వాత "మోనోపాజ్ " – ఈ దశలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచన!**



మెనోపాజ్ అనేది ప్రతి మహిళ జీవితంలో ఒక సహజమైన దశ. సాధారణంగా 45 నుంచి 55 ఏళ్ల మధ్య వచ్చే ఈ దశలో వేడి ఆవిర్లు, రాత్రిపూట చెమటలు, క్రమం లేని పీరియడ్స్, యోని పొడిబారడం, నిద్ర సమస్యలు, మానసిక స్థితిలో మార్పులు, మతిమరుపు వంటి లక్షణాలు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా, హార్మోన్ల మార్పుల వల్ల ఎముకల సాంద్రత తగ్గడం, కొలెస్ట్రాల్ పెరగడం వల్ల గుండె సంబంధిత వ్యాధుల ముప్పు పెరుగుతుందంటున్నారు. కేవలం ఇవి మాత్రమే కాకుండా మెనోపాజ్ తర్వాత క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో మెనోపాజ్ దశలో ఎలాంటి క్యాన్సర్లు వచ్చే అవకాశం ఉందో ఇప్పుడు తెలుసుకుందాం!

మెనోపాజ్ తర్వాత క్యాన్సర్ ముప్పు :

వయస్సు పెరగడం, హార్మోన్ల మార్పుల వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ దశలో శరీరంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్ హార్మోన్ల స్థాయిలు గణనీయంగా తగ్గిపోతాయంటున్నారు. ఈ హార్మోన్ల మార్పులు కొన్ని రకాల క్యాన్సర్ల ముప్పును ప్రభావితం చేస్తాయని, ముఖ్యంగా రొమ్ము , గర్భాశయ లోపలి పొర, అండాశయ క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. అదే సమయంలో, వయసు పెరగడం అనేది క్యాన్సర్‌కు ఒక బలమైన ప్రమాద కారకమంటున్నారు. ఎందుకంటే, వయసుతో పాటు దెబ్బతిన్న కణాలను బాగుచేసుకునే సామర్థ్యం శరీరంలో క్రమంగా తగ్గుతుందని తెలియజేస్తున్నారు. రుతువిరతి అండాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుందని అధ్యయనం పేర్కొంది.

గమనించవలసిన సాధారణ క్యాన్సర్లు : రొమ్ము క్యాన్సర్ మెనోపాజ్ తర్వాత మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో ఇది అత్యంత సాధారణమైనది. కుటుంబ చరిత్ర, అధిక బరువు, మద్యపానం, శారీరక శ్రమ తగ్గడం వంటి కారణాల వల్ల దీని ముప్పు పెరుగుతుందంటున్నారు నిపుణులు.

గర్భాశయ క్యాన్సర్ :

మెనోపాజ్ తర్వాత ఇది కూడా తరచుగా కనిపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా, అధిక బరువు ఉన్నవారిలో లేదా డయాబెటిస్ వంటి సమస్యలు ఉన్న మహిళల్లో ఈ క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలియజేస్తున్నారు. ముందస్తు రుతువిరతి (45 ఏళ్లలోపు) గర్భాశయ, అండాశయ, గర్భాశయ క్యాన్సర్ ప్రమాదాలను గణనీయంగా పెంచుతుందని అధ్యయనం పేర్కొంది.

పేగు క్యాన్సర్ :

వయసు పెరిగే కొద్దీ పేగు క్యాన్సర్ వచ్చే ముప్పు పెరుగుతుందట. అందుకే వయస్సు మళ్లిన వారు క్రమం తప్పకుండా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు.

జీవనశైలికి సంబంధించిన అంశాలు :

రుతుక్రమం ఆగిపోయిన తర్వాత బరువు పెరగడం వల్ల క్యాన్సర్ ప్రమాదం పెరుగుతుందంటున్నారు నిపుణులు. ఎందుకంటే, కొవ్వు కణజాలం తక్కువ మొత్తంలో ఈస్ట్రోజెన్‌ను ఉత్పత్తి చేస్తుందని చెబుతున్నారు. ఈ క్రమంలో తాజా పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలతో కూడిన ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని సూచిస్తున్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించవచ్చని సలహా ఇస్తున్నారు. అలాగే, క్యాన్సర్ వచ్చే అవకాశాలను తగ్గించడానికి మద్యపానాన్ని పరిమితం చేయడం, ధూమపానం మానేయడం మేలంటున్నారు.

స్క్రీనింగ్, హెచ్చరిక సంకేతాలు :

రొమ్ము క్యాన్సర్ , పేగు క్యాన్సర్ కోసం చేసే స్క్రీనింగ్ పరీక్షలు ప్రాణాలను కాపాడతాయని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో కనిపించే హెచ్చరిక సంకేతాలను ఎప్పుడూ విస్మరించవద్దంటున్నారు నిపుణులు. ముఖ్యంగా మెనోపాజ్ తర్వాత అసాధారణంగా యోని నుంచి రక్తస్రావం కావడం, ఆహారపు అలవాట్లలో మార్పులు లేకపోయినా కడుపు ఉబ్బరంగా ఉండటం, నిరంతరం అజీర్తి సమస్యలు వేధించడం లేదా ఆకస్మికంగా బరువు పెరగడం లేదా తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలని సలహా ఇస్తున్నారు.

ఆరోగ్యంపై నియంత్రణ కలిగి ఉండటం :

కుటుంబ నేపథ్యం కారణంగా క్యాన్సర్ వస్తుందని కచ్చితంగా చెప్పలేమంటున్నారు నిపుణులు. శరీరం ఆరోగ్యం గురించి అవగాహన పెంచుకోవడం, ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించడం, వైద్యులతో సంప్రదించడం ద్వారా మహిళలు క్యాన్సర్ ప్రమాదాలను తగ్గించుకోవచ్చని సూచిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# ఖరీదైన మేకప్ కిట్స్ వద్దు.. ఈ సింపుల్ టిప్స్‌తో ఇంట్లోనే అందాన్ని పెంచుకోండి!

**ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన, మెరిసే చర్మాన్ని కోరుకుంటారు. ఇందుకోసం చాలా మంది ఖరీదైన క్రీములు లేదా బ్యూటీ ప్రొడక్ట్స్ వాడుతారు. కానీ మన వంటగదిలోని దొరికే కొన్ని పదార్థాలను ఉపయోగించి ఇంట్లోనే ఫేస్ ప్యాక్‌లు,బ్యూటీ క్రీమ్‌లు తయారు చేసుకోవచ్చని, మెరిసే చర్మాన్ని పొందవచ్చని చాలా మందికి తెలియదు. కాబట్టి ఇంట్లోనే తయారు చేసుకునే ఫేస్ ప్యాక్‌లతో అందమైన చర్మాన్ని ఎలా పొందాలో తెలుసుకుందాం.**



మన ఇంట్లో దొరికే కొన్ని పదార్థాలను ఉపయోగించే మనం ఈజీగా ఉబ్టాన్ పౌడర్‌ను తయారు చేసుకోవచ్చు. సహజ పదార్థాలతో తయారు చేయబడిన ఉబ్టాన్, డెడ్ స్కిన్‌ను తొలగించి దానికి పోషణను అందిస్తుంది. అలాగే సహజమైన మెరుపును తెస్తుంది. కాబట్టి ఇక్కడ, మీరు ఇంట్లో తయారు చేసుకోగల ఐదు సులభమైన ఐళ్ ఉబ్టాన్ ప్యాక్‌ల గురించి తెలుసుకుందాం. మన ఇంట్లో దొరికే కొన్ని పదార్థాలను ఉపయోగించే మనం ఈజీగా ఉబ్టాన్ పౌడర్‌ను తయారు చేసుకోవచ్చు. సహజ పదార్థాలతో తయారు చేయబడిన ఉబ్టాన్, డెడ్ స్కిన్‌ను తొలగించి దానికి పోషణను అందిస్తుంది. అలాగే సహజమైన మెరుపును తెస్తుంది. కాబట్టి ఇక్కడ, మీరు ఇంట్లో తయారు చేసుకోగల ఐదు సులభమైన ఉబ్టాన్ ప్యాక్‌ల గురించి తెలుసుకుందాం.

పసుపు, పెరుగు పేస్ట్ పేస్ ప్యాక్ :

పసుపులోని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు మొటిమలు, బ్లాక్ హెడ్స్ తగ్గించడంలో సహాయపడతాయి. పసుపు, పెరుగు ఫేస్ ప్యాక్ తయారు చేసేందుకు 1 టీస్పూన్ పసుపును 2 టీస్పూన్ల పెరుగుతో కలిపి పేస్ట్ లా చేయండి. ఈ పేస్ట్ ను మీ ముఖానికి అప్లై చేసి 15-20 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. ఈ స్క్రబ్ మీ చర్మపు రంగును ప్రకాశవంతం చేయడానికి, దాని మెరుపును నిర్వహించడానికి సహాయపడుతుంది.

పసుపు, పెరుగు పేస్ట్ పేస్ ప్యాక్ :

పసుపులోని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు మొటిమలు, బ్లాక్ హెడ్స్ తగ్గించడంలో సహాయపడతాయి. పసుపు, పెరుగు ఫేస్ ప్యాక్ తయారు చేసేందుకు 1 టీస్పూన్ పసుపును 2 టీస్పూన్ల పెరుగుతో కలిపి పేస్ట్ లా చేయండి. ఈ పేస్ట్ ను మీ ముఖానికి అప్లై చేసి 15-20 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. ఈ స్క్రబ్ మీ చర్మపు రంగును ప్రకాశవంతం చేయడానికి, దాని మెరుపును నిర్వహించడానికి సహాయపడుతుంది.

గంధం, పాల ఫేస్ ప్యాక్:

గంధం చర్మాన్ని ఉపశమనం చేస్తుంది, మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది. గంధం, పాల స్క్రబ్ చేయడానికి, 1 టీస్పూన్ గంధపు పొడిని పాలతో కలిపి పేస్ట్ లా చేయండి. ముఖానికి అప్లై చేసి, ఆరిన తర్వాత కడిగేయండి. ఇది చర్మాన్ని చల్లబరుస్తుంది, రిఫ్రెష్ చేస్తుంది. గంధం, పాల ఫేస్ ప్యాక్: గంధం చర్మాన్ని ఉపశమనం చేస్తుంది, మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది. గంధం, పాల స్క్రబ్ చేయడానికి, 1 టీస్పూన్ గంధపు పొడిని పాలతో కలిపి పేస్ట్ లా చేయండి. ముఖానికి అప్లై చేసి, ఆరిన తర్వాత కడిగేయండి. ఇది చర్మాన్ని చల్లబరుస్తుంది, రిఫ్రెష్ చేస్తుంది.

శనగపిండి, పాల ఫేస్ ప్యాక్:

శనగపిండిని చర్మ సంరక్షణలో శతాబ్దాలుగా ఉపయోగిస్తున్నారు. శనగపిండి, పాల ఫేస్ ప్యాక్ తయారు చేయడానికి, 2 టీస్పూన్ల శనగపిండిని కొద్దిగా పాలతో కలిపి పేస్ట్ లా చేయండి. ముఖం, మెడకు అప్లై చేసి, ఆరనివ్వండి, తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. ఈ స్క్రబ్ చనిపోయిన చర్మ కణాలను తొలగించడంలో సహాయపడుతుంది, తేలికపాటి ఎక్స్‌ఫోలియేషన్‌ను అందిస్తుంది. అలాగే ముఖం తాజాగా, ప్రకాశవంతంగా ఉంటుంది.

శనగపిండి, పాల ఫేస్ ప్యాక్:

శనగపిండిని చర్మ సంరక్షణలో శతాబ్దాలుగా ఉపయోగిస్తున్నారు. శనగపిండి, పాల ఫేస్ ప్యాక్ తయారు చేయడానికి, 2 టీస్పూన్ల శనగపిండిని కొద్దిగా పాలతో కలిపి పేస్ట్ లా చేయండి. ముఖం, మెడకు అప్లై చేసి, ఆరనివ్వండి, తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. ఈ స్క్రబ్ చనిపోయిన చర్మ కణాలను తొలగించడంలో సహాయపడుతుంది, తేలికపాటి ఎక్స్‌ఫోలియేషన్‌ను అందిస్తుంది. అలాగే ముఖం తాజాగా, ప్రకాశవంతంగా ఉంటుంది.

కుంకుమ పువ్వు, రోజ్ వాటర్ ఫేస్ ప్యాక్:

కుంకుమ పువ్వు చర్మానికి మెరుపును తీసుకురావడానికి సహాయపడుతుంది. కుంకుమ పువ్వు, రోజ్ వాటర్ స్క్రబ్ చేయడానికి, కొన్ని కుంకుమపువ్వులను రోజ్ వాటర్‌లో రాత్రంతా నానబెట్టండి. ఉదయం, వాటిని బాగా మెత్తగా చేసి, 1 టీస్పూన్ శనగపిండితో కలపండి. ఈ స్క్రబ్‌ను అప్లై చేయడం వల్ల చర్మం హైడ్రేట్ గా ఉండి, సహజమైన మెరుపును ఇస్తుంది పైన పేర్కొన్న అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే అందించబడినవి. వీటిని టీవీ9 ధృవీకరించట్లేదు)

కుంకుమ పువ్వు, రోజ్ వాటర్ ఫేస్ ప్యాక్:

కుంకుమ పువ్వు చర్మానికి మెరుపును తీసుకురావడానికి సహాయపడుతుంది. కుంకుమ పువ్వు, రోజ్ వాటర్ స్క్రబ్ చేయడానికి, కొన్ని కుంకుమపువ్వులను రోజ్ వాటర్‌లో రాత్రంతా నానబెట్టండి. ఉదయం, వాటిని బాగా మెత్తగా చేసి, 1 టీస్పూన్ శనగపిండితో కలపండి. ఈ స్క్రబ్‌ను అప్లై చేయడం వల్ల చర్మం హైడ్రేట్ గా ఉండి, సహజమైన మెరుపును ఇస్తుంది.( చీశీవ: పైన పేర్కొన్న అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే అందించబడినవి. వీటిని టీవీ9 ధృవీకరించట్లేదు)

# వెన్నునొప్పితో 'వినికిడి'కీ ముప్పే.. మెదడులో వింత మార్పులను గుర్తించిన శాస్త్రవేత్తలు..

సాక్షి లైఫ్ :


దీర్ఘకాలిక వెన్నునొప్పి అంటే కేవలం వెన్నుపూసకో లేదా కండరాలకో సంబంధించిన సమస్య అని మనం అనుకుంటాం. కానీ, ఈ నొప్పి బాధితుల మెదడుపై తీవ్ర ప్రభావం చూపుతుందని, వారిని శబ్దాల పట్ల అత్యంత సున్నితంగా మారుస్తుందని తాజా పరిశోధనలో తేలింది. సాధారణ వ్యక్తులతో పోలిస్తే, వెన్నునొప్పి బాధితులు రోజువారీ శబ్దాలను చాలా కర్కశంగా, భరించలేనంత ధాటిగా వింటారని యూనివర్సిటీ ఆఫ్ కొలరాడో అన్షట్జ్ పరిశోధకులు గుర్తించారు. 'అన్నల్స్ ఆఫ్ న్యూరాలజీ' జర్నల్‌లో ఈ ఆసక్తికర అంశాలు ప్రచురితమయ్యాయి. ఇది కూడా చదవండి..డిప్రెషన్ ఉన్న వారిలో ఎలాంటి మార్పులు కనిపిస్తాయి.. ఇది కూడా చదవండి.. నెయ్యి వేడి నీటిలో కలిపి తాగితే ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా.. ఇది కూడా చదవండి. జీవ గడియారాన్ని వెనక్కి తిప్పే శాస్త్రీయ మార్గాలు..

శబ్దాల తీవ్రత పెరగడానికి కారణమేంటి..

పరిశోధకులు 142 మంది వెన్నునొప్పి బాధితులను, 51 మంది ఆరోగ్యవంతులను పరిశీలించారు. వీరికి ఎంఆర్ఐ స్కాన్ చేస్తూ రకరకాల శబ్దాలను వినిపించారు. ఈ క్రమంలో వెన్నునొప్పి బాధితుల మెదడులోని ఆడిటరీ కార్టెక్స్ అంటే శబ్దాలను గ్రహించే భాగం, ఇన్సులా అంటే భావోద్వేగాలను నియంత్రించే భాగం అతిగా స్పందిస్తున్నట్లు శాస్త్రవేత్తలు కనుగొన్నారు. అదే సమయంలో, ఉద్వేగాలను శాంతపరిచే ప్రీఫ్రంటల్ కార్టెక్స్ పనితీరు మందగించినట్లు తేలింది. దీర్ఘకాలిక వెన్నునొప్పి ఉన్నవారిలో మెదడు కేవలం వెన్ను నుంచి వచ్చే సంకేతాలనే కాకుండా, శబ్దాలను కూడా అతిగా విశ్లేషిస్తుంది. అంటే మెదడులో ఒక రకమైన 'వాల్యూమ్' పెరిగిపోతోందని అసిస్టెంట్ ప్రొఫెసర్ యోని అషర్ వివరించారు.

చికిత్స..

ఈ సున్నితత్వం శాశ్వతం కాదని, దీనికి పెయిన్ రీప్రాసెసింగ్ థెరపీ అద్భుతంగా పనిచేస్తుందని పరిశోధనలో వెల్లడైంది. పి.ఆర్.టి .ఇది ఒక మానసిక చికిత్స. నొప్పి అనేది కేవలం శారీరక గాయం వల్ల మాత్రమే కాకుండా, మెదడులో జరుగుతున్న మార్పుల వల్ల కూడా



వస్తుందని బాధితులకు వివరిస్తారు. ఈ చికిత్స పొందిన వారిలో మూడింట రెండు వంతుల మంది నొప్పి నుంచి పూర్తిగా విముక్తి పొందడమే కాకుండా, శబ్దాల పట్ల వారిలో ఉన్న అతి సున్నితత్వం కూడా తగ్గింది.

కొంతమంది పుట్టుకతోనే..

కొంతమంది పుట్టుకతోనే శబ్దాలు, వెలుతురు పట్ల అతిగా స్పందిస్తుంటారు. ఇలాంటి వారు భవిష్యత్తులో వెన్నునొప్పి లేదా ఇతర దీర్ఘకాలిక నొప్పుల బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. కేవలం శబ్దాలే కాకుండా.. వాసన, రుచి వంటి ఇతర జ్ఞానేంద్రియాలపై కూడా ఈ ప్రభావం ఉంటుందా అనే కోణంలో తదుపరి పరిశోధనలు కొనసాగుతున్నాయి. వెన్నునొప్పిని కేవలం శారీరక సమస్యగా చూడకుండా, మెదడులోని మార్పులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఈ అధ్యయనం సూచిస్తోంది. సరైన థెరపీ ద్వారా మెదడును తిరిగి మునుపటి స్థితికి తీసుకురావచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇది కూడా చదవండి.. : బరువు తగ్గడం కోసం 'ఫేక్ ఫాస్టింగ్' ఉపయోగపడుతుందా.. ఇది కూడా చదవండి..ఒత్తిడి, ఆందోళనను తగ్గించడానికి బెస్ట్ ఫుడ్ ఏది.. ఇది కూడా చదవండి..ప్లేట్‌లెట్ కౌంట్ ను ఎలా పెంచుకోవచ్చు.. గమనిక: ఇది కేవలం సమాచారంగా మాత్రమే భావించండి.. ఈ సమాచారం ఆధారంగా ఆరోగ్య సమస్యలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవద్దు. అందుకోసం వైద్య నిపుణులను సంప్రదించండి.

Printed , Published and Owned by POLAGONI ALIVELU, and Printed at Smilys Online, 6-7-48, Vanasthalipuram, Shopping Complex, Rangareddy-500070. Telangana State and Published from 17-10-25, Plot No.H.No. 4-136/12, Turkayamjal Journalist Colony, Rangareddy501510, Telangana State. Editor: POLAGONI ALIVELU. PRGI No. TGTEL/25/A3190. Phone No: +91 7989151815